“ఈ మసీదులు ఇలా మూత్ర విసర్జన లేదా మలవిసర్జన కొరకు కాదు, అవి సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క స్మరణ కొరకు, సలాహ్ (నమాజు) కొరకు, మరియు ఖుర్ఆన్ పారాయణం కొరకు మాత్రమే

అనస్ ఇబ్న్ మాలిక్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన: “మేము మస్జిదులో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఉండగా ఒక ఎడారివాసి వచ్చి మస్జిదులో నిలబడి మూత్రవిసర్జన చేయసాగినాడు. అది చూసి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సహాబాలు “ఆగు, ఆగు” అనసాగారు. అపుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "అతన్ని అడ్డుకోకండి, అతన్ని ఒంటరిగా వదిలేయండి." సహాబాలు అతను మూత్ర విసర్జన చేసే వరకు వారు అతన్ని ఒంటరిగా వదిలేశారు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతన్ని పిలిచి ఇలా అన్నారు; లేదా ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలాగే అని ఉంటారు: “ఈ మసీదులు ఇలా మూత్ర విసర్జన లేదా మలవిసర్జన కొరకు కాదు, అవి సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క స్మరణ కొరకు, సలాహ్ (నమాజు) కొరకు, మరియు ఖుర్ఆన్ పారాయణం కొరకు మాత్రమే”; ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడ ఉన్న వారిలో ఒక వ్యక్తిని ఒక బకెట్ నీళ్ళు తెచ్చి అతడు మూత్ర విసర్జన చేసిన ప్రదేశం మీద పోయమని ఆదేశించినారు”.
[ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన మస్జిదులో సహబాలతో ఉండగా ఒక బద్దూ (ఎడారివాసి) వచ్చి ఒక మూలన కూర్చుని మూత్రవిసర్జనకు ఉపక్రమించినాడు. సహచరులు అతన్ని మందలిస్తూ: “ఆపు, దూరంగా వెళ్ళు” అన్నారు. అపుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: “ఆగండి, అతడిని ఒంటరిగా వదిలివేయండి, అతడిని (మూత్రవిసర్జన నుండి) అడ్డుకోకండి”. దానితో సహాబాలు అతడు మూత్రవిసర్జన పూర్తి చేసేంత వరకు అతడిని ఒంటరిగా వదిలి వేసినారు. తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతడిని తన దగ్గరకు పిలిచి అతనితో ఇలా అన్నారు: “వాస్తవానికి ఈ మస్జిదులు మలవిసర్జన మరియు మూత్రవిసర్జనల కొరకు అనుకూలమైన ప్రదేశాలు కావు. ఇవి కేవలం సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క స్మరణ కొరకు, సలాహ్ (నమాజు) కొరకు మరియు ఖుర్’ఆన్ పఠనం మొదలైన వాటి కొరకు మాత్రమే.” తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సహాబాలలో ఒకరిని ఒక బక్కెట్టు నీళ్ళు తెచ్చి అతడు మూత్రవిసర్జన చేసిన ప్రదేశం పై పోయమని ఆదేశించినారు.

http://sunnah.global/hadeeth/te/show/8948